సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
డిజిటల్
శుక్రవారం, ఆగస్టు 23, 2024

WANTED
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయగలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342





తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) : ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, వాటిని ఏ విధానంలో పూర్తి చేయడం, యాప్ లో వివరాల నమోదు పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లాలోని రెవెన్యూ అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని గురువారం చేపట్టగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, జిల్లాలోని ఆయా గ్రామాల నుంచి మొత్తం కలిపి 42,941 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. దరఖాస్తుల స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం వచ్చే ఏడాది మార్చి 31వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. దరఖాస్తులలో అవసరమైన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి సేకరించాలని, జిల్లాలో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ప్రకారం అవసరమైన బృందాలను ఏర్పాటు చేసి వారు వివరాలు సేకరించి, యాప్ లో నమోదు చేయాలని ఆదేశించారు.

సర్వే నంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీలలో బృందాలు పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేయాలని వివరించారు. రెగ్యులర్ చేసే భూములు నీటి వనరుల బఫర్ జోన్ , నాలా, చెరువులు , హెరిటేజ్ బిల్డింగ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల భూముల వివరాలు అందరి వద్ద సమాచారం ఉండాలని స్పష్టం చేశారు. నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు గురి కాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టరేట్, మున్సిపాలిటీల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ డీటీసీపీఓ అన్సారీ, రూరల్ నోడల్ ఆఫీసర్, వీటీడీఏ సీపీఓ రాజ్ కుమార్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు మీర్జా ఫసహత్ అలీ బేగ్, రెవెన్యూ అధికారులు, ఎం.పి. ఓ.లు, ఇరిగేషన్ ఏ.ఈ.లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

## రూ.2లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలి

### సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్

తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) : ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే రైతుల రుణాలు మాఫీ చేయాలని సిరిసిల్ల పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు బియ్యంకార్ శ్రీనివాస్ కోరారు. గురువారం జిల్లా కలెక్టర్కు ఇచ్చిన వినతి పత్రంలో రైతు రుణాలను మాఫీ చేసేలా చూడాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ధ్రువీకరణలు చూసిన తర్వాతే బ్యాంకులు రుణాలు ఇచ్చాయని తెలిపారు. రుణమాఫీకి ఇలాంటి నిబంధనలు లేకుండా తక్షణమే రెండు లక్షల లోపు రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కుసుమ గణేష్, చిప్ప దేవదాస్, వేముల పోశెట్టి, సత్యనారాయణ పాల్గొన్నారు.



## ఈడీ కార్యాలయం ముట్టడి

తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) : ఏఐసీసీ పిలుపు మేరకు అదానీ మెగా కుంభకోణంపై జాయింట్ పార్లమెంటరీ కమిషన్(జేపీసీ) వేసిన విచారణ జరిపించి, దోషులను చట్టపరంగా శిక్షించి అదే విధంగా సెబి చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఈడీ కార్యాలయ ముట్టడి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపదాస్ మున్షీ, మంత్రులు, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, జ్యోత్స్న శివారెడ్డి, ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజవర్గం నుండి డివిజన్ నాయకులు ఎన్ఎస్‌యుఐ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## బెస్ట్ ఫోటోగ్రాఫర్ అవార్డు అందుకున్న నవీన్ కుమార్

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** సిరిసిల్ల పట్టణానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ గుజ్జె నవీన్ కుమార్ బెస్ట్ ఫోటోగ్రాఫర్ గా అవార్డు అందుకున్నారు.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఆగస్టు 19న నిజా మాబాద్ జిల్లాకు చెందిన జి ఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల లో నవీన్ కుమార్ బెస్ట్ ఫోటోగ్రాఫర్ గా ఎన్నికయ్యారు. ఈనెల 22 గురువారం నిజామాబాద్ పట్టణంలోని సాయిబాబా మందిరంలో జరిగిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు చేతుల మీదుగా బెస్ట్ ఫోటోగ్రాఫర్ అవార్డును నవీన్ కుమార్ కు ప్రధానం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రేవతి ఫోటో స్టూడియో నిర్వహిస్తున్న గుజ్జె నవీన్ కుమార్ ఇప్పటికే పలు జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్నారు. అంతర్జాతీయ ఫోటోగ్రఫీ మ్యాగజైన్లలో నవీన్ కుమార్ తీసిన ఫోటోలు ప్రచురితమయ్యాయి. గురువారం జరిగిన అవార్డు ప్రధాన కార్యక్రమంలో జి ఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు నరేష్ బాబు ఎన్ .పీ.డీ.సీ.ఎల్ ఎస్.ఇ. ఆర్.రవీందర్, ఎన్ .పీ.డీ.సీ.ఎల్ .డి.ఇ.డి.పి.ఇ. ఎం ప్రభాకర్ రావు,నిజామాబాద్ తాసిల్దార్ ఎస్ నాగార్జున తోపాటు ఫోటోగ్రాఫర్లు హాజరయ్యారు. బెస్ట్ ఫోటోగ్రాఫర్ అవార్డు అందుకున్న నవీన్ కుమార్ ను సిరిసిల్ల జిల్లా ఫోటోగ్రాఫర్స్ సంఘం అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రకాష్, శ్రీపతి రమేష్, మెరుగు సంతోష్ అడ్డగట్ల ప్రశాంత్, బంక శంకర్ పలువురు మిత్రులు అభినందించారు.



## రుణమాఫీపై అవగాహన సదస్సు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని కొత్తపల్లి ప్రాథమిక సహకార సంఘ కార్యాలయంలో, అడ్కస్ పల్లి గ్రామంలో రైతు రుణమాఫీ పై తహసిల్దార్ గంగాధర్ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అర్హులైన రైతులు రుణమాఫీ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి వద్ద ఆధార్ కార్డు పొలం పాస్ బుక్ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతులు సరైన ధృవపత్రాలతో వ్యవసాయ అధికారులకు కలిసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గంగాధర్, ఆర్ఐ. సయ్యద్ హుస్సేన్, జూనియర్ అసిస్టెంట్ భీమ్రావు వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్ కొత్తపల్లి క్లస్టర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కేసుల్లో శిక్షల శాతం పెంచాలి

## ఎస్పీ అఖిల్ మహాజన్

- ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేయాలి
- జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం





**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేసి శిక్షల శాతం పెంచాలని ఎస్పీ అఖిల్ మహజన్ అన్నారు. జిల్లా అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఎస్పీ అఖిల్ మహజన్ మాట్లాడుతూ పిర్యాదు స్వీకరణ నుండి కేసు నమోదు చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేసి కోర్టు లలో నిందుతులకు శిక్షలు పడే విధంగా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చేసి కేసుల్లో శిక్షల శాతం పెంచాలన్నారు.

జిల్లాలో హిస్టరీ, రౌడీ షీటర్స్ పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠినంగా వ్యహరించాలన్నారు. గ్రామాల్లో, పట్టణాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిఘా ఏర్పాటు చేసి వారిని సంబంధిత అధికారుల ముందు బైండోవర్ చేయాలన్నారు.నేర నియంత్రణలో విలేజ్ పోలీస్ అధికారి కీలక పాత్ర అని జిల్లాలో గ్రామ స్థాయిలో విలేజ్ పోలీస్ అధికారి వ్యవస్థ బలోపేతం చేసి గ్రామ స్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోలని తద్వారా శాంతి భద్రతల పర్యవేక్షణ సులబతరం అవుతుందన్నారు.

నేర పరిశోధనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత ను ప్రజలకు అవగాహన కల్పిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.గ్రామాల్లో, మండల కేంద్రాల్లో,పట్టణ కేంద్రాలో ఎలాంటి అనుమతులు లేకుండ ఫ్లెక్సీస్ ఏర్పటు చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని,పండగలు,వివిధ జాతర సమయాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ భద్రత చర్యలు తీసుకోవాలన్నారు.

రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా డీ.జే ల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా డి.జే ఉపయోగించినట్లు అయితే కేసులు నమోదు చేసి డి.జే లు సీజ్ చేయాలని ఆదేశించారు. వివిధ కారణాలతో రోడ్ల మీదకు వచ్చి రాస్తా రాకో,దర్నా ల పేరుతో ప్రజా రవాణాకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు.

జిల్లాలో అక్రమ గంజాయి రవాణా,గుడుంబా,అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ రైస్ లపై ఉక్కుపాదం మోపాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో స్పెషల్ డ్రైవ్ లు ఏర్పాటు చేసి మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా,నెంబర్ ప్లేట్ లేకుండా,మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపే వారిపై,డ్రంక్ అండ్ డ్రైవ్,ఓపెన్ డ్రింకింగ్ లపై, నిబంధనలకు విరుద్ధంగా సైరైన్ ఉపయోగించే వాహనాలపై దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, మురళి కృష్ణ ,సి.ఐ లు,ఆర్.ఐ లు, ఎస్.ఐ లు, ఐటీ కోర్ సిబ్బంది, పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా చంటి


**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ గురువారం చంటి ముదిరాజ్ కు నియామ క పత్రాన్ని అందజేశారు.గతంలో ఇదే సంస్థలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. సమాచార హక్కు చట్టం గురించి ప్రజల్లో అవగాహన సదస్సులు పెడుతూ ప్రజలను, విద్యార్థులను చైతన్య పరుస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నుండి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా చంటి ముదిరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ కు మరియు జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావ డం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికా రులపై చర్యలు తీసుకుంటుందన్నారు.సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు,నంగునూరు మండల అధ్యక్షులు అశోక్ యాదవ్, గుండెల రాయుడు, బోదాస్ జగన్, ఎం.డి మున్న, జి.భాను ప్రసాద్, వెంకటేష్ యాదవ్, నమిండ్ల హరీష్, పాల్గొన్నారు.





## ఘనంగా వెంకటరామిరెడ్డి జయంతి వేడుకలు

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** రాజ్ బహదూర్ వెంకటరామిరెడ్డి జయంతి వేడుకలను గురువారం జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా కమిటీ అధ్యక్షులు అంజిరెడ్డి తో పాటు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అంజిరెడ్డి మాట్లాడుతూ వెంకటరామిరెడ్డి అందించిన సేవలను కొనియాడారు. ఉత్తమ విద్యార్థులకు ఈ సందర్భంగా పారితోషకాలు అందించారు. వెంకటరామిరెడ్డి స్పూర్తితో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని అంజిరెడ్డి కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దూరు రామిరెడ్డి, మాజీ జిల్లా కోర్ కమిటీ సభ్యులు రామలింగారెడ్డి, పాతూరు మహేందర్ రెడ్డి, బాణాపురం రంగారెడ్డి, పొన్నాల బాల్ రెడ్డి, పలు నాయకులు పాల్గొన్నారు.



# రుణమాఫీ కోసం
# బీఆర్ఎస్ గళం



### చంద్రంపేట చౌరస్తాలో రాస్తారోకో

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ నాయకులు గల మెత్తారు. గురువారం రుణమాఫీ చేయాలని కోరుతూ చంద్రంపేట చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రెండు లక్షల రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ చేయకుండా ఎగవేసేందుకు కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**తెలంగాణ తల్లి విగ్రహం వద్ద..**

బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిరిసిల్ల కొత్త బస్టాండ్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం అమానుషంగా ప్రవర్తించడానికి తీవ్రంగా తప్పుపట్టారు. ఇలాంటి చర్యలు మానుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.





## ప్రైవేట్ పాఠశాలల కుత్బుల్లాపూర్
# కమిటీ నియామకం

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** తెలంగాణ గుర్తింపు పొందిన ఆఫరడ్డబుల్ ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ గ్రేటర్ కుతుబుల్లాపూర్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. రంగారెడ్డి నగర్ లోని బ్రైట్ కాన్సెప్ట్ స్కూల్లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సుమారు 50 పాఠశాలల కరస్పాండెంట్లు వివిధ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘాలు కొందరు వ్యక్తుల కోసమే పనిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల యాజమాన్యాల ప్రయోజనాల కంటే వ్యక్తుల ప్రయోజనాలే పరమావధిగా సంఘాలు పనిచేస్తున్నాయని అభిప్రాయపడ్డారు.

### నూతన అధ్యక్షుడిగా వినోద్ జాదవ్

తెలంగాణ గుర్తింపు పొందిన ఆఫరడ్డబుల్ ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ గ్రేటర్ కుతుబుల్లాపూర్ అధ్యక్షులుగా వినోద్ జాదవ్, చైర్మన్ గా కొల వెంకటేష్ లను ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా దయాకర్, కోశాధికారిగా శ్రీశైలం లు ఎన్నికయ్యారు. త్వరలోనే పూర్తిస్థాయి కార్యవర్గాన్ని నియమిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ పాఠశాల కరస్పాండెంట్లు ఆంజనేయులు, గిరి, నరసింహులు, నందా రెడ్డి, భూపాల్ రెడ్డి, స్వరూప్ రెడ్డి, సిహెచ్ నరసింహులు గౌడ్, ప్రవీణ్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, సొంటిరెడ్డి పున్నారెడ్డి, నరేందర్, కృష్ణ, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెల్లరేషన్ కార్డుదారులకు జనవరి నుంచి సన్నబియ్యం

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**తెలంగాణ ప్రభ, (హైదరాబాద్) :** తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి గుడ్ న్యూస్ చెప్పింది. ఈ రేషన్ కార్డుదారులకు వచ్చే జనవరి నుంచి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం వెల్లడించారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అలా చేస్తే డీలర్‌షిప్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఖాళీగా ఉన్న రేషన్ దుకాణాలకు సంబంధించి... 1,629 రేషన్ డీలర్ల భర్తీకి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.






# కెరీర్ ప్రారంభంలో నన్ను కూడా చాలా ఇబ్బంది పెట్టారు

మలయాళ సినీ పరిశ్రమలో మహిళలు దారుణ పరిస్థితులను ఎదుర్కొంటున్నారంటూ జస్టిస్ హేమ కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకంపనలు రేపుతోంది. ఇండస్ట్రీలో మహిళలు ఎదుర్కొంటున్న పరిస్థితులు, పారితోషికం, క్యాస్టింగ్ కౌచ్ తదితర అంశాలపై నివేదికలో సంచలన విషయాలను వెల్లడించింది. ఈ నేపథ్యంలో టాలీవుడ్ సినీ నటి మంచు లక్ష్మి స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మంచు లక్ష్మి మాట్లాడుతూ... ఈ సమాజంలో మహిళలకు సరైన స్థానం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మార్పు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. జస్టిస్ హేమ కమిటీ రిపోర్టులో ఏముందో తనకు పూర్తిగా తెలియదని... అయితే సమాజంలో మహిళలకు సమానత్వం ఉండాలని తాను కోరుకుంటున్నానని తెలిపారు. అన్యాయం జరిగిన వెంటనే మహిళలు బయటకు వచ్చి మాట్లాడాల్సిన అవసరం ఉందని చెప్పారు. నీకు జరిగిన అన్యాయం గురించి నీవు ఎవరితోనూ చెప్పలేవని... నీకు అంత ధైర్యం లేదని భావించిన కొందరు నిన్ను ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నం చేస్తారని మంచు లక్ష్మి అన్నారు. కెరీర్ ప్రారంభంలో తనను కూడా కొందరు ఇబ్బంది పెట్టారని... అలాంటి వారితో తాను దురుసుగా ప్రవర్తించే దాన్నని... ఇదే కారణంతో తన ఉద్యోగాన్ని కూడా పోగొట్టుకున్నానని చెప్పారు.